06ATP27_06ATP27.qxd 27-02-2024 PM 10:19 Page 1



# కర్ణాటక వార్తలు

## కర్ణాటకలో సర్కారు ఉద్యోగులకు పాత పింఛన్ విధానం అమలుచేస్తాం

### - ముఖ్యమంత్రి సిద్దరామయ్య

బెంగళూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి:



బెంగళూరు ప్యాలస్ మైదానంలో మంగళవారం రాజ్యసర్కారీ ఉద్యోగుల సమ్మేళనంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్దరామయ్య.

కర్ణాటకలో సేవలందిస్తున్న సర్కారు ఉద్యోగులందరికి పాత ఫించన్‌విధానాన్ని అమలుచేసి ఆదుకుంటామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించారు.ఆయన మంగళవారం స్థానిక బెంగళూరు ప్యాలస్ మైదానంలో జరిగిన రాజ్యసర్కారీ ఉద్యోగుల సమ్మేళనంలో మాట్లాడారు.ప్రభుత్వం రూపొందించినఏడో పే కమిషన్ తుదినివేదిక వచ్చాక ఎంత ఆర్థికభారం పడినా సర్కారు ఉద్యోగులకు పరిహారం అందిస్తామనిస్పష్టం చేశారు.ఉద్యోగులకు కర్ణాటక ఆరోగ్య సంజీవని పథకాన్ని అమలుచేసేందుకు ప్రభుత్వం త్వరలో ఒక తీర్మానంచేయనుందని వివరించారు.ప్రభుత్వం ప్రజలకు మధలో కొండీ లాగా సర్కారు ఉద్యోగులు పనిచేయాలని కోరారు.ప్రతీ నౌకరు ఒకసారి సర్కారు ఉద్యోగంలోనికి ప్రవేశిస్తే రిటరయ్యే వరకు వారు ప్రజలతో సంబంధాలు ఉంటాయనిచెప్పారు. రాజకీయనాయకులు మాత్రం ప్రతీ అయిదు సంవత్సరాలకు ఒకసారి ప్రజల మద్దతుకోసం ఎన్నికల్లో పోటీచేస్తారని అన్నారు.సర్కారు పథకాలు కార్యక్రమాలను పకడ్బందిగా ప్రజల ముంగిళ్లకు తీసుకువెళ్లే భాధ్యత సర్కారుఉద్యోగులపై ఉందన్నారు.మీరు బాగాపనిచేస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది.పనిచేయకుండా జాప్యం చేస్తే సర్కారుకు చెడ్డపేరు వస్తుంది.ప్రభుత్వం వర్చస్సును పెంచాలన్నా తుంచాలన్నా ప్రభుత్వ ఉద్యోగుల చేతుల్లో సర్కారుభవిష్యత్తు ఆధారపడి ఉంటుందని చెప్పారు.కర్ణాటకలో 5.9లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.వీరు ఏడుకోట్ల ప్రజలకు బాధ్యులని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలేదే సర్వాధికారం.ప్రజాస్వామానికి ఆధారస్తంభాలైనప్రజల సంక్షేమాన్ని సర్కారు ఉద్యోగులు విస్మరించకూడదని మనవి చేశారు.తాను ముఖ్యమంత్రిగా ఎల్లప్పుడుప్రభుత్వ ఉద్యోగుల పరంగా ఉంటానని సిఎం స్పష్టం చేశారు.ఆరో వేతన కమిషన్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు 30శాతం ఫిట్‌మెంట్ ఇవ్వటానికి సర్కారు 10500కోట్ల రూపాయలను చెల్లించిందని గుర్తు చేశారు.ఈసారిఏడో వేతనకమిషన్ మధ్యంతర నివేదిక ప్రకారం గతం దానికంటే 17శాతం ఫిట్‌మెంట్ సిఫార్సు చేశారు. వీటి అమలుకుసమయం పడుతుందని సిఎం చెప్పారు.సభలో మంత్రులు ఈశ్వరఖండ్రే, ఎన్‌జివో సంఘం అధ్యక్షుడు సిఎస్.షడక్షరి పలువురు సంఘం మాజీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## బెంగళూరు రామమూర్తి నగర్‌లో మొబైల్ చోరీలు

### సిమ్‌కార్డుల ద్వారా బ్యాంకుల నుంచి సొమ్ము కాజేస్తున్న ముఠాఅరెస్ట్

బెంగళూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి:

స్థానిక రామమూర్తినగర్‌లో బైకులపై సంచరిస్తూ వృద్దులు నడి వయసుప్రజల నుంచి మొబైల్‌ఫోన్లను చోరీ చేసి ఆయా ఫోన్ సిమ్‌ల చేత బ్యాంకుల ఖాతాల నుంచి సొమ్మును కాజేస్తున్నముగ్గురు యువకుల ముఠాను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సదరుముగ్గురు యువకులు ఈ ప్రాంతంలో సుమారు 48మంది నుంచి మొబైల్‌ఫోన్లను తస్కరించి మోసాలకు పాల్పడ్డారు.వీరినుంచి 12లక్షల రూపాయల విలువైన మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విలాసవంతమైన జీవితానికి అలవాటుపడిన ఈ యువకులు అడ్డదారుల్లో డబ్బు సంపాదించేందుకు వృద్ధులను టార్గెట్ చేశారని తెలి పారు. తాము చోరీచేసిన మొబైల్ సిమ్‌లను ఉపయోగించి ఆయా వ్యక్తుల బ్యాంకుఖాతాల వివరాలను తెలుసుకునిమారుపేర్లతో నగదు డ్రా చేసుకునే వారని పోలీసులు చెప్పారు.

## రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసిన ఎస్‌టి.సోమశేఖర్‌కు థ్యాంక్స్ చెప్పిన సిఎం

బెంగళూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి:

ఇవాళ జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసినబిజెపి యశవంతపుర శాసనసభ్యుడు ఎస్‌టి.సోమశేఖర్‌కు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ధన్యవాదాలు తెలియజేశారు.ఆయన విధానసౌధలో ఓటువేసి బయటకు వెళుతుండగా మీడియా అడిగిన ప్రశ్నకు పైవిధంగా జవాబిచ్చారు.ఈ ఎన్నికల్లో గెలవాలని తాము ఎవరికి ప్రలోభాలు పెట్టలేదని స్పష్టం చేశారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంఅన్ని వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్దిని చూసి ఎస్‌టి.సోమశేఖర్ రాజ్యసభ పోలింగ్‌లో కాంగ్రెస్‌అభ్యర్థికి ఓటేశారని చెప్పారు.

## కర్ణాటక రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ 3 బిజెపి1 గెలుపు

### - 5వ జెడిఎస్ అభ్యర్థి ఘోర ఓటమి



రాజ్యసభ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సభ్యులతో కెపిసిసి అధ్యక్షుడు డికె.శివకుమార్ విజయ సంకేతం చూపుతున్న దృశ్యం.

బెంగళూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి:

బెంగళూరు విధానసౌధలో మంగళవారం రాజ్యసభ నాలుగు సీట్లకుజరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ముగ్గురు,బిజెపి నుంచి ఒకరు ఎన్నికయ్యారు.ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లోకాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌మాకెన్(47 ),నాసిర్‌హుసేన్(47 ),జిసి.చంద్రశేఖర్(45 )కు ఓట్లు పడగా బిజెపి అభ్యర్థి నారాయణసాభాండెగ (47)ఓట్లు పొంది గెలుపు సాధించారు.ఈఎన్నికల్లో ఎన్డీయే మిత్రపక్షంగా 5వ అభ్యర్థిగా జెడిఎస్ నుంచిపోటీచేసిన కుపేంద్ర రెడ్డి( 36) ఓట్లు పొంది ఓటమిపాలయ్యారు.కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు 134మంది,ఇండిపెండెంట్లు జనార్థనరెడ్డితో చేరి 4మంది కాంగ్రెస్‌కు ఓటు వేశారు. బిజెపి సభ్యులుగా ఉన్న బెంగళూరు యశవంతపుర ఎంఎల్‌ఎ ఎస్.టి.సోమశేఖర్ బాహాటంగా తాను ఆత్మసాక్షి ప్రభోదం ఓటు వేస్తానని కాంగ్రెస్‌కు క్రాస్ ఓటు వేయగా కారవార జిల్లా యల్లాపుర బిజెపి సభ్యుడు శివరాం హెబ్బార్ పోలింగ్‌కు గైరుహాజరై జెడిఎస్‌కు ఓటు వేయబోనని తేల్చిచెప్పారు.

## రాజ్యసభ ఎన్నికలు

### :కర్ణాటక ఎన్డీయే మిత్రపక్షానికి భంగపాటు

బెంగళూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి:

కర్ణాటకలో స్థానిక పార్టీతో పొత్తు పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో గట్టెక్కాలని ప్రయత్నించిన బిజెపికు దాని మిత్ర పక్షమైన జెడిఎస్ పార్టీకి మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లోభారీ ముఖభంగం కలిగింది.జెడిఎస్‌తో పొత్తు పెట్టుకుని తమ వద్ద అదనంగా ఉన్న 21ఎంఎల్‌ఎల ఓట్లనుజెడిఎస్‌కు బదలాయిస్తామని తెలిపిన బిజెపి చివరిక్షణంలో తన వ్యూహాన్ని మార్చుకుని తన అభ్యర్థికి 45కుబదులు 47ఓట్లు వేయించి జెడిఎస్‌కు చేయిచ్చింది.బిజెపి అనుసరించిన ఈ విధానం పట్ల ఆగ్రహించిన ఇరువురుబిజెపి ఎంఎల్‌ఎలు ఎస్టీ సోమశేఖర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థికు క్రాస్ ఓటువేసి ఆత్మసాక్షి ప్రబోధం ఓటు వేశానని చెప్పగామరో ఎంఎల్‌ఎ యల్లాపుర శాసనసభ్యుడు శివరాం హెబ్బార్ అస్సలు ఓటింగ్‌కు రాకుండా ముఖం చాటేసి గైరుహాజరై బిజెపి నాయకత్వాన్ని కంగుతినిపించారు.ఇన్నాళ్లు తమ గెలుపునకు ఇతర పార్టీల ఎంఎల్‌ఎలను ఎంపీలను తమవైపునకు తిప్పుకుంటున్న బిజెపికు కర్ణాటకలో జరగిన తాజా రాజకీయ పరిణామాలు మింగుడు పడలేదు.జెడిఎస్ తో పొత్తు పెట్టుకుని పాత మైసూరు ప్రాంతంలో లోక్‌సభ ఎన్నికల్లో దూసుకుపోవాలని బిజెపి కన్న కలలు ఇవాళ జరిగిన పరిణామాలు కోలుకోని విధంగా దెబ్బతీశాయి.

**మా ఓటమి ముందే ఊహించా : హెచ్‌డి.కుమారస్వామిః**

మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లోజెడిఎస్ అభ్యర్థి విజయం సాధించబోరనే సంగతి తనకు రెండురోజులు ముందే తెలుసని అయినా మాపార్టీఎంఎల్‌ఎలు ఐకమత్యంతో ఉండాలన్న ఆశయంతోనే ఈఎన్నికల్లో కుపేంద్ర రెడ్డి చేత పోటీ చేయించామనిదళపతి హెచ్‌డి.కుమారస్వామి చెప్పారు.రాజ్యసభ ఎన్నికల్లో తమ అభ్యర్థికి 45బదులు 36ఓట్లు రావటం పట్లకుమారస్వామి కాంగ్రెస్‌పార్టీ పై నిప్పులు చెరిగారు.ఆత్మసాక్షి ప్రబోధం ఓటు పేరిట కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకుతెలిసిందన్నారు.అయితే బిజెపి తమకు మద్దతుఇచ్చి వారివద్ద ఉన్న అదనపు 21ఓట్లను తమకు మళ్లించకుండా తమ అభ్యర్థికే అదనంగా 2 ఓట్లు వేయించటాన్ని కుమారస్వామి తప్పుపట్టలేదు.

## ఎన్నికల పొత్తు పేరిట జెడిఎస్‌ను మోసగించింది బిజెపినే : డికె.శివకుమార్

బెంగళూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి :




కర్ణాటక లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని బిజెపి జెడిఎస్‌పార్టీల పెట్టుకున్న ఎన్నికల పొత్తు వికటించిందని కెపిసిసి అధ్యక్షుడు డికె. శివకుమార్ చెప్పారు.ఆయన మంగళవారంబెంగళూరు విధానసౌధలో రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేసిన తరువాత మీడియాతో మాట్లాడారు.జెడిఎస్ బిజెపిపార్టీలు ఎన్నికల పొత్తు పెట్టుకుని ఇటీవల జరిగిన బెంగళూరు సెంట్రల్ ఉపాధ్యాయుల నియోజకవర్గం ఉప ఎన్నికల్లో జెడిఎస్ ఓడిపోవటం ద్వారా తొలి పరాజయం పొందారు. వీరే రాజ్యసభ ఎన్నికల్లో ఉమ్మడి పోటీ అంటూచివరిక్షణంలో అయిదో అభ్యర్థిని బరిలోనికి దించారు.బిజెపి తమకున్న అదనపు ఓట్లు 21ను జెడిఎస్ అభ్యర్థికుబదలాయిస్తామని మాటిచ్చి చివరిక్షణంలో జెడిఎస్‌కు చేయిచ్చి తమ అభ్యర్థికు 47ఓట్లు వేయించుకుని జెడిఎస్‌నుమోసగించింది.బిజెపితో ఎన్నికల పొత్తు ద్వితీయ సంఘటనలో జెడిఎస్‌కు దంతభగ్నం కావించిందని డికె.శివకుమార్ చెప్పారు.కాంగ్రెస్‌పార్టీ ఓట్లను చీల్చేందుకు ప్రయత్నాలు జరిపిన జెడిఎస్ చివరికి తమ అభ్యర్థి గెలవరని తెలిసినాకూడా పోటీకి నిలబెట్టి భంగపాటుకు గురైందని కెపిసిసి అధ్యక్షుడు చెప్పారు.బిజెపి పొత్తు కొనసాగితే లోక్‌సభ ఎన్నికల్లోను జెడిఎస్‌కు ఇదే గతి పడుతుందని హెచ్చరించారు.

## బెళగావి లోక్‌సభ టిక్కెట్‌ను ఎవరికి కేటాయించినా కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తాం

### : మంత్రి సతీష్ జారకిహొళి తనయుడు రాహుల్ వెల్లడి

బెళగావి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతనిధిః

ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బెళగావి పార్లమెంట్ సీటుకు కాంగ్రెస్ పార్టీఎవరికి టిక్కెట్ ఇచ్చినా తాను తనకుటుంబం కాంగ్రెస్‌పార్టీఅభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని బెళగావి ఇంఛార్జీ మంత్రి సతీష్ జారకిహొళి తనయుడు రాహుల్ చెప్పారు.ఆయన మంగళవారం బెళగావిలో విలేకరులతోమాట్లాడారు.ఈసారి బెళగావి టిక్కెట్ కోసం మరోమంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్ తన తనయుడికి టిక్కెట్ ఇప్పించాలనిజోరుగా జరుపుతున్న ప్రయత్నాలు గురించి అడగ్గా పార్టీ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా ఫరాలేదన్నారు.బెళగావిసీటునుగెలిపించటమే తమ ధ్యేయమని చెప్పారు.

## చిత్రదుర్గ మురుఘా మఠంకు మూడురోజుల్లో కొత్త కమిటీని నియమించాలి

### - సర్కారుకు సుప్రీంకోర్టు ఆదేశాలు

చిత్రదుర్గ,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి:

చిత్రదుర్గ పట్టణంలోని మురుఘా బృహత్ మఠానికి కర్ణాటక ప్రభుత్వం మూడురోజుల్లోగా కొత్త కమిటీని నియమించాలని సుప్రీంకోర్ట్ మంగళవారం కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈమేరకు కోర్ట్ ఆదేశాలు వెలువడ్డాయి.చిత్రదుర్గలోని మురుఘా మఠంలో ఆధిపత్యం కోసం స్థానిక స్వామీజి, మురుఘా మఠం ట్రస్ట్ పదాధికారులు జోరుగా ప్రయత్నాలు చేస్తుండటంతో మఠం నిర్వహణ గురించి సర్వోన్నతన్యాయస్థానంలో దాఖలైన కేసు పట్ల న్యాయమూర్తులు ఇవాళ ఈమేరకు ఆదేశాలు ఇచ్చారు.ఇకమీదట ఈమఠంనిర్వహణ బాధ్యతను కర్ణాటక ప్రభుత్వమే వహించుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.బాలలపై లైంగిక దౌర్జన్యాలుకేసుల్లో ఈ మఠం స్వామీజి జైలుపాలై ఇపుడు బెయిల్‌పై బయట ఉన్న సంగతి విదితమే.

## ఆస్తి చెల్లెలి పేరిట రాశాడని కన్నతండ్రిని కడతేర్చిన కుమారుడు

మండ్య,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి:

ఆస్తుల కోసం కుటుంబాల మధ్య ఎలాంటి దౌర్జన్యాలు జరుగుతున్నాయో చూస్తున్నాం.తాజాగా ఈ కోవలోకి మండ్య నగరంలో జరిగిన ఒక సంఘటన చేరింది.మండ్య తాలూకాలోని సుండళ్లి గ్రామంలో మహదేవ అనే యువకుడు తన తండ్రి ఆస్తిలో తనకు భాగం ఇవ్వకుండా కూతురు పేరిటరాశాడని ఆగ్రహించి మంగళవారం తండ్రితో గొడవపడ్డాడు.ఇతడు ఆవేశంలో తండ్రి రామణ్ణ తలపై బండరాయి వేసికన్నతండ్రిని కడతేర్చాడు.ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు మహదేవను అదుపులోనికి తీసుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కొప్పళ్‌లో హార్టికల్చర్ సమ్మేళనం 500కోట్ల వ్యాపారం లక్ష్యం

కొప్పళ్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త ప్రతినిధి:

కళ్యాణకర్ణాటక ప్రాంతంలోని ప్రముఖజిల్లా తుంగభద్ర ఎగువన ఉన్నకొప్పళ్ పట్టణంలో మంగళవారం హార్టికల్చర్ ఉత్పత్తుల ఎగుమతిదార్ల సమ్మేళనం జరిగింది.కొప్పళ్ లోక్‌సభ సభ్యుడు కరడి సంగణ్ణ దీనిని ప్రారంభించారు.కళ్యాణ కర్ణాటక ప్రాంతంనుంచి తోటల ఉత్పత్తులు ఉద్యానవనాల పంట ఉత్పత్తులను ఎగుమతిదార్లు ఎగ్జిబిషన్‌లో పెట్టారు. ఈప్రాంతంలో ఈసారి 500కోట్ల రూపాయలకు పైగాహార్టికల్చర్ ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని ఎంపీ కరడి సంగణ్ణ చెప్పారు.దానిమ్మ, ద్రాక్ష,బత్తాయి,అంజూర,తదితర ఉద్యానవన పంటలను ఇక్కడినుంచి ఎగుమతి చేసేందుకు ఎగుమతిదార్లుతో రైతులు ఒప్పందం చేసుకుంటారని చెప్పారు.కొప్పళ్ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వానికి మనవి చేశారు.

## సెపక్‌తక్రా జాతీయస్థాయి పోటీలకు మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు

### - అభినందించిన హెచ్‌ఎం జి.సునంద, పీడీ డి.ఎర్రిస్వామి, పీఈటీ మోహన్

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



సెపక్‌తక్రా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల హెచ్‌ఎం జి.సునంద, పీడీ డి.ఎర్రిస్వామి, పీఈటీ మోహన్

పట్టణంలోని మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన సి.తేజ, ఎన్.ఎలిజిబెత్, సబ్ జూనియర్ విభాగం, జూనియర్ విభాగంలో ఎన్.డి.వంశీ సెపక్‌తక్రా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సునంద, ఫిజికల్ డైరెక్టర్ డి.ఎర్రిస్వామి, పీఈటీ మోహన్ తెలిపారు. మంగళవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 24, 25 తేదీల్లో నెల్లూరు జిల్లా ముత్తురు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అనంతపురం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఈ విద్యార్థులు అక్కడ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టులో స్థానం దక్కించుకున్నారని తెలిపారు. విద్యార్థులను వారు ఈ సందర్భంగా అభినందించి జాతీయస్థాయి పోటీల్లోనూ మంచి ప్రతిభ కనబర్చి రాణించాలని ఆకాంక్షించారు.

## నేడు వాహనాల పార్కింగ్ కోసం వేలం పాట

అమరాపురం,పిబ్రవరి 27,ప్రభాతవార్త:

మండల పరిధిలో హేమావతి గ్రామపంచాయతీ కార్యాలయం నందు శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వాహనాల పార్కింగ్ వేలంపాటను బుధవారం ఏర్పాటు చేసినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ తిప్పేస్వామి,గ్రామ కార్యదర్శి నరేష్ బాబులు తెలిపారు.ఈ సందర్భంగా ఆసక్తి గల వేలంపాటదారులు గ్రామపంచాయతీ కార్యలయం నందు 10 గంటలకు హాజరుకావాలని వారు కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - ఎంపిడిఓ మునిస్వామి

అమరాపురం,పిబ్రవరి 27,ప్రభాతవార్త:



జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమ దృశ్యం

మండల పరిధిలో హాలుకూరు గ్రామ పంచాయతీ ఊదుగురు సచివాలయ పరిధిలో కాచికుంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిడిఓ మునిస్వామి,హేమావతి పిహెచ్‌సి వైద్యాదికారులు డాక్టర్ భార్గవ్,డాక్టర్ జయకుమార్,గ్రామ కార్యదర్శి నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లడుతూ ప్రజలకు గ్రామాల్లోనే వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో డాక్టర్ల బృందం పర్యటించి వైద్య పరిక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఉచితంగా వైద్యయ సేవలతో పాటు మందులు కూడా అందించే కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన పేర్కొన్నారు.డాక్టర్లు భార్గవ్,జయకుమార్‌లు మాట్లాడుతూ ప్రజలకు గ్రామ స్థాయిలోనే వైద్య సేవలను తమ సిబ్బంది ద్వారా అందిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా విచ్చేసిన రోగులకు వైద్య సేవలను అందించడంతో పాటు మందులు కూడా పంపిణి చేశారు.ఈ కార్యక్రమం నందుఆరోగ్యశ్యాఖఉమాపతి,ఏఎన్‌ఎంలు,ఆశావర్కర్లు,వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

గోరంట్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త




ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. మంగళవారం మేజర్ పంచాయితీ పరిధిలోని శిరగం వాండ్ల గ్రామంలో ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర యంలో ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎయిడ్స్‌కు మందు లేదని నివారనే మార్గమని రోగి పట్ల వివక్ష చూడకూడదని, ఎయిడ్స్ రహిత సమాజాన్నినిర్మించాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ భక్తవత్సల, ఎన్ఎస్ఎస్ బాలమోహన్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి

గుడిబండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

మండల పరిధిలోని మద్దనకుంట, కెకె పాళ్యం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మద్దనకుంట గ్రామస్తులు మాట్లాడుతూ.. మా గ్రామంలో 683 మంది ఓ టర్లు ఉన్నారని ఓటు వేసేందుకు కెకె పాళ్యం గ్రామానికి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కావున పోలింగ్ కేంద్రాన్ని మద్దనకుంట గ్రామంలో ఏర్పాటు చేయాలని రిటర్నింగ్ అధజకారిని కోరారు. దీంతో అయిన రెండు గ్రామాలలో జిల్లా పరిషత్ పాఠశాలలోని భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ప్రతాప్‌రెడ్డి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మహ్మద్ బిలాల్, విఆర్‌ఓలు త్యాగరాజు, దీపారాణి, ఎన్నికల జెఏ రామలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న మున్సిపల్ సమావేశం

ధర్మవరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఈ నెల 29వ తేది గురువారం 11 గంటలకు అత్యవసర సమావేశమును నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, కమిషనర్ రామ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అజెండాలోని అంశాలపై కౌన్సిలర్లతో చర్చించి వారి ద్వారా ఆమోదం పొందడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎండాకాలం ప్రారంభమవుతుందని ధర్మవరంలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టుట, వార్డు సమస్యలను చర్చించి సమస్యల పరిష్కారానికికై కృషి చేయుట జరుగుతుందని తెలిపారు. కావున వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు సంబంధిత కార్యాలయ అధికారులు సకాలంలో హాజరుకావాలని వారు తెలిపారు.

## హనుమ విహారికి ఆంధ్ర ప్రజలకు వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం తరుపున క్షమాపణ చెప్పాలి

### - మంత్రి రోజా ఎక్కడ..?

### - పెనుకొండ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత

పెనుకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సవిత

హనుమ విహారికి ఆంధ్ర ప్రజలకు వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం తరపున క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత అన్నారు. మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. వైసీపీ నాయకుల అహం క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తోందన్నారు. వైసీపీ నేతల ఒత్తిళ్లతో తెలుగుతేజాలు పక్క రాష్ట్రాలకు వెళ్లి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారని ఆమె ఆరోపించారు. తనదైన శైలిలో ప్రత్యర్థులకు చుక్కలు చూపించే క్రికెటర్ హనుమ విహారి వైసీపీ నేతల ఒత్తిళ్లకు బలి కావాల్సి వస్తుందని వాపోయారు. వైసీపీ నేత కుమారుడిని మందలించిన పాపానికి విహారిని ఆంధ్ర రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించేలా కుట్ర చేశారని ఆమె అన్నారు. విహారి తప్పేమి లేదని టీం సభ్యులు ఒకప్పుడు స్పష్టంగా చెప్పినా వైసీపీ నేతల వేధింపులు ఆగలేదన్నారు. వైసీపీ నేతలు రాజరెడ్డి రాజ్యాంగాన్ని క్రికెట్‌లో కూడా అమలు చేస్తున్నారని క్రీడలను క్రీడలుగా మాత్రమే చూడాలి అని అన్నారు. ఒకవైపు ఆడుదాం ఆంధ్ర అంటూ మరోవైపు క్రీడాకారులను అణగదొక్కు తోంది. ఈ జగన్ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. క్రీడాభివృద్ధికి 56 నెలల పాలనలో చేసింది ఏమీ లేదు. దీనిపై యువతలో వ్యతిరేకత ఎక్కువ అయ్యింది. రానున్న ఎన్నికల్లో లబ్ది పొందడానికి ఆడుదాం ఆంధ్ర పేరుతో జగన్‌రెడ్డి ప్రచార ఆర్భాటం చేశారు. నాసిరకం క్రీడా వస్తువులు ఇచ్చారు. అందులోనూ అవినీతే, జగన్ ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకుంటుంది అని ఆమె పేర్కొన్నారు. హనుమ విహారికి మంత్రి రోజా క్షమాపణ చెప్పాలి అని ఆమె డిమాండ్ చేశారు.

## వ్యవసాయ మోటార్లకు మీటర్లతో వెలగని విద్యుత్ దీపాలు

### - చోరీకి గురవుతున్న కేబుల్ వైర్లు స్టార్టర్లు

గుడిబండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త




కేబుల్‌వైరు చోరీ చేస్తున్న దృశ్యం

మండలంలో వ్యవసాయ బోర్లలో కేబుల్‌వైర్లు, స్టార్టర్ల చోరీలు రైతులకు సవాల్‌గా మారాయి. అసలే వేసవి కాలంఅందులోనూ భూగర్భ జలాలు అడుగంటి అరకొరగా వస్తున్నానీళ్లతో విద్యుత్ కొరత రైతులు అల్లాడిపో తుంటే దీనికి తోడు కేబుల్ వైర్లు, స్టార్టర్లు చోరీలకు గురవుతుండటంతో రైతులు వేసిన పంటలను కాపాడుకో వడానికి నానా తంటాలు పడుతున్నా రు. అలాగే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం వల్ల వ్యవసాయ బోర్ల వద్ద బల్బులు వెలగకపోవడంతో రాత్రిపూట పొలాల్లో వెలుగుల కోసం ఆరాటపడాల్సి వస్తుంది. వ్యవసాయ బోర్ల వద్ద వెలుగు కోసం ఒక బలుపు వేసుకునేవారు కానీ బోర్లకు మీటర్లు బిగించడం వల్ల విద్యుత్ బల్బులు వెలగడం లేదు. దీని వల్ల పొలాల్లో వెలుగులు లేక రైతులు విష పురుగుల భారిన పడుతున్నారు. వ్యవసాయ బోర్ల వద్ద వెలుగులు లేకపోవడంతో ఇదే అదునుగా పొలాల్లో రాత్రి పూట దొంగతనాలు అధికమవుతున్నాయి. ఊరి బయట ఉన్న గ్రామాలకు నీళ్లు సరఫరా చేసే బోర్ల దగ్గర కూడా కేబుల్ వైర్లు, స్టార్టర్లు చోరీలకు గురవుతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకొని వ్యవసాయ బోర్ల వద్ద విద్యుత్ బల్బులు వెలిగే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

## సాయి సన్నిధిలో 'సుధామృత' వాహిని కార్యక్రమం

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



అభ్యర్థులకు సర్టిఫికెట్స్‌ను అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుధామృత వాహిని కార్యక్రమ వేడుకలు మంగళవారం ప్రశాంతినిలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాసంస్థల ఆలిండియా అధ్యక్షుడు నిమీష్ పాండ్యె విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా సంస్థల సభ్యుల కోసం స్వామి వారు వ్రాసిన వాహినిలను చదవడం, బోధనలను ఆచరణలో పెట్టడం వంటి అంశాలను చేపట్టామని తెలిపారు. ఈ అంశాలపై ఆరు వేర్వేరు భాషల్లో 9 నెలల పాటు ఆన్‌లైన్ కోర్సు నిర్వహించబడిందని, ఈ కోర్సులో 800 మంది అభ్యర్థులు విజయవంతంగా కోర్సును పూర్తి చేశారన్నారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు ఆర్.జె.రత్నకర్, చక్రవర్తి అభ్యర్థులకు సర్టిఫికెట్స్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

## మార్చి 10న జరుగు గిరిజన గర్జన సభను విజయవంతం చేయండి

### - డుంగావత్‌రమేష్ నాయక్

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న డుంగావత్ రమేష్‌నాయక్

సిఎం జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట పెన్నిధి అని, గిరిజనుల సంక్షేమ రారాజు అని వైసిపి గిరిజనుల రాయ లసీమ జోనల్‌ఇన్‌చార్జ్ డుంగావత్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. శ్రీసత్య సాయి జిల్లా పుట్టపర్తిలో రమేష్ నాయక్ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకుల కార వ్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గిరిజన ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిరిజనులు ఐక్యతతో ఉండి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో మార్చి 10వ తేదిన వైసిపి గిరిజన జనగర్జన సభను పుట్టపర్తిలో నిర్వహించాలని తీర్మానించారు. ఈ సభకు ప్రతి ఒక్క గిరిజనుడు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డుంగావత్ రమేష్‌నాయక్ మాట్లాడుతూ, జిల్లాలోని 7 ఎమ్మెల్యే స్థానాలు, ఒక ఎంపి అభ్యర్థిని గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడం మన బాధ్యత అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్మోహన్ రెడ్డి, గిరిజనులకు ఒక గుర్తింపు తీసుకువచ్చిన మహానుభావుడని కొనియాడారు. రాష్ట్రంలో గిరిజనులను జడ్పి పదవులు, టిటిడిలో పదవులను జడ్పిటిసిలుగాను, సర్పంచ్‌లుగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇదే కాకుండా మైదాన ప్రాంతంలో ఉండే గిరిజనులు కూడా సిఎం జగన్మోహన్ రెడ్డి గుర్తించి వారికి శాసన సభ, పార్లమెంటుసభల్లో కానీ గురిత ఒపు వచ్చేలా చూడాలని రమేష్‌నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ ఎంపిపి ఆంజనేయ నాయక్, ఎస్‌టి రాష్ట్ర అధికార ప్రతినిధి కుళ్ళాయప్ప నాయక్, గోరంట్ల జడ్పిటిసి పాలే జయరాంనాయక్, గోరంట్ల సర్పంచ్ నాగేనాయక్, శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌టి సెల్ జనలర్‌సెక్రెటరీ లక్ష్మానాయక్, జిల్లా ఎస్‌టి సెల్ ప్రెసిడెంట్ తిరుపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

